కథానిక:

నీరుగట్టుప్రయుగు

శ్రీ కృష్ణాతీరం ద్వారకనాథ్

"పిన్నపెద్ద రమ్మంటూన్నాడురా! గంగులూ, అరజంటుగా రమ్మంటూన్నాడు"

"ఎందుకయ్యా - యీడ మళ్లకు నీళ్లు కట్టాన్నా పనైపోతానే వస్తానని చెప్పయ్యా"-

"వాళ్ళ మడికి చెక్కయెయ్యాలంట- చెవ్వు పట్టుకోని యీడ్చుకరమ్మన్నాడు"-

"ఇంకరవ్వంతే ఉందిలే-యీ కొంచెం పారబెట్టి వచ్చేస్తా"

"మీ యిద్దరికుధ్యా నేను రాయబారం-కస్తే వస్తానను, లేకుంటే రానని చెప్పు" అన్నాడక చిన్నరైతు మడికయ్యల్లో నీళ్లు పారబెట్తూన్న గంగుల్నుద్దేశించి

"వస్తావా"-అని పారకడుక్కున్నాడు గంగులు ఏమంటాడో యేమోనని భయపడుతూ పిన్నపెద్దా, గ్రామ మునసబూ అయిన వెంకటరెడ్డి దగ్గరికివచ్చి చేతులు కట్టుకోని నిలబడినాడు

"ఏమిరా! ఒకసారి పిలిస్తే గంటసేపటికగాని వచ్చేటట్టులేవే - బాగా కొవ్వు పట్టినావు చెప్పినమాట యినవుగా-" అని చురచుర చూచినాడు రెడ్డి

"నీళ్లు పారబెడ్తాంటినయ్యా" అన్నాడు గంగులు

"నీ మొగం పారబెట్టలా?-దొంగనాకొడకా-యీ చెక్కమళ్ళో యెయ్యాల"

ఇటువంటి తిట్లు గంగుల కలవాటే మరి మాట్లాడకుండా రెడ్డి జీతగానితో కలసి ఆపని పూర్తిచేసినాడు ఆరోజు

మరుసటిరోజు తెల్లవారకముందే గంగులు లేచి మిగిలిపోయిన రామయ్య మడికి నీళ్లు పెడ్తున్నాడు ఇంతలో రామయ్య పటపట పండ్లు కొరుకుతూ వచ్చినాడు-

"నిన్న అంతగా చెప్పిపోతే యింకా యీ పొద్దటికికూడా నీళ్లు కట్టలేదే-మల్లా పంట చేతికొచ్చిందో లేదో అప్పుడే తయారైతావు సంచి తీసికొని-ఆశద్ద యిప్పుడేమైంది?" అని గద్దించి అరచినాడు రామయ్య

"రెడ్డేరి పిలిపించింటే పొయ్యింటినయ్యా! లేకుంటే మీమాట యెన్నడు కాదన్నాను" అన్నాడు వినయ విధేయతలతో గంగడు

"అన్నిటికీ రెడ్డేరిని అడ్డమేసుకొస్తావ్-తేరగా ఉన్నాడని-" అంటూ నాలుగు తిట్లు విసిరినాడు

ముఖంలో విచారం గోచరిస్తూండగా మారుమాటాడకుండా తనపనితను చూచుకుంటున్నాడు గంగులు

"తాడిపర్తిలో సాకలోల్లంతా స్ట్రైయికు చేసినారంట - వాల్లకుడుగ్గులేవని - మాట మాట్లాడ్తే స్ట్రైయికు-"

"స్టరయికంటే యేందయ్యా?"

అని ప్రశ్నించినాడు గంగులు

"ఇంతగుడ్డిస్తేనే మేం మీకు బట్టలుతికేది -లేకుంటే లేదని గుడ్డలుతక్కుండా కుచ్చున్నారట - నట్టమెవరికో, అట్లేమి రుకూడా స్ట్రైయికు చెయ్యకూడదూ - మేంచెప్పిన పనిచెయ్యకపోతే"

"మాకెందుకయ్యా! అంతపని-"

"ఆసాకలోల్లకెందుకో మీకూఅందుకే" అన్నాడు అతని ముఖంలోకోపం బాగా కనిపిస్తుంది

"వాల్లకూ మాకూ యేంసంబంధమయ్యా వాల్లల్లో కొందరు సావుకార్లుండారు - మేమెంతున్నా బీదోల్లమేగదయ్యా"

"దుడ్డులేనంత సేపూ సచ్చిన కుక్కలు పడినట్టు పడింటారు అదిచేతికొత్తానే మమ్మల్నుకూడా కిందిమూపే చూస్తారు-నీచపుముండా కొడుకులు-"

"అట్లకొందరు సేస్తారయ్యా - నేను మాత్రం అట్లామనిసినేకాదు-"

"ఎంత బుద్ధిమంతుడురా-అయితే చెప్పిన పనిచేసేదానికి నీ కెందుకంత కట్టం"

"నాకేం కట్టంలేదయ్యా - మా పనే యిదైతే"

"ఏమోలే - నీపని నువ్వుచేసుకో-"

తనపనితాను సక్రమంగా నిర్వర్తించుకుంటున్నాడు గంగులు

రామయ్య వానిపని పరిశీలుస్తానే - "నీళ్లంతటికీపారబెట్టు" అనిచెప్పి వెళ్లిపోయినాడు

పగలల్లా పనిచేసి రాత్రిఇంటికిపోయినాడు గంగులు రాత్రి నిద్రపోయ్యే ముందు పగటి విషయం కొంచెం కొంచెం జ్ఞాపకం వచ్చింది

"అవును - తాడిపర్తిలో సాకలోల్లు స్టరయికు చేసినారు వాల్లకింత జీతమిత్తేగాని బట్టలుతకమంటున్నారు మరి మేంకూడా ఈపనే చేస్తే" అనుకున్నాడు

"ఈ పనిమేం చేస్తేమరిమాకు బువ్వ గింజలు-" అనుకున్నాడు తనలో - తన మనస్సులో తనభార్యా, ఐదుగురు పిల్లలూ ఒకరివెంబడి ఒకరు నడచినారు

గంగులుకు ఒకయకరం పాటు మడి ఉంది బాగాకష్టపడి దానితో ఒకటిన్నర పుట్ల ధాన్యం పండిస్తాడు ఇంక రైతుల నుంచి యింకొక ఒకటన్నర పుట్టి వస్తుంది మొత్తం మూడుపుట్ల ధాన్యం యిల్లు చేరుతుంది అదే అతని సర్వసంపదలూ దానితోనే సంసార భారాన్ని లాగుతున్నాడు అది తనకు చాలినా చాలకపోయినా అదే భగవంతుడు తన కివ్వదలచినాడని తృప్తిపడేవాడు

సమ్మెవిషయం జ్ఞాపకం వచ్చినప్పుడు మాత్రం అతడేదో క్రొత్తదోవకు పోతాడు ఈ వృత్తినే వదలివేసి వేరొక వృత్తిలో ప్రవేశిస్తామనుకున్నాడు కాని తరతరాల నుండి వచ్చిన వృత్తిని విడిచివేస్తే యేదో పెద్ద పాపం చుట్టుకుంటుందనుకున్నాడు. ఎంతసేపు ఆలోచించినా అతని మనస్సు వేరే వృత్తిమీద మరలటానికి సాహసించలేకపోయింది

ఏ విషయమూ నిర్ధారించకుండానే నిద్రపోయినాడా రాత్రి గంగులు

దగ్గరున్న ఊర్లో సమ్మె జోరుగా సాగుతూంది "లాండ్రీ" లంటే యింతకుముందు ఏవగించుకుంటూండిన సదాచారపరాయణులకు తుదకదే శరణ్యమైంది గంగులుకు ప్రతిరోజూ హృదయంలో ఏదో కలతగా ఉండింది

రోజూ నిర్దాక్షిణ్యంగా ప్రసాదించబడే తిట్లతో-వంచిన నడుము యెత్తకుండా పని చేయటంవల్ల కలిగిన నొప్పితో-తన పని నిర్వర్తిస్తున్నాడు గంగులు

ఆ సంవత్సరం యెండలు తీవ్రంగా కాసినాయి, ఏమాత్రం వర్షం కురువలేదు ఎండల తీవ్రతవల్ల ఆ ప్రాంతంలో యిద్దరు ముగ్గురు చనిపోయినట్టుగా కూడా దినపత్రికల్లో ప్రకటించబడింది

"కరువుకుతోడు అధికమాసం" అన్నట్టు అప్పుడు క్షామం కూడా యేర్పడింది ఏమాత్రమూ వరి పంట లేదు పెద్ద పెద్ద భూస్వాములు లంచమూ దాచిపెట్టిన వడ్ల మూటలను బయటికి తీస్తున్నారు ఇంటింటా యెక్కడ చూచినా విసనకర్రలే "రాయలసీమలో క్షామం" అని దినపత్రికల్లో వాగిపోతూంది

ఈ సందర్భంలో మన గంగులు ఏకైక జీవనాధారమైన కొలువు యెండిపోయింది తన పెద్ద కుటుంబాన్ని పోషించలేకపోయినాడు గంగులు యిటువంటి సమయంలో కులవృత్తిని విడవకపోతే జరుగదు

గంగుల కేమీ పాలుపోలేదు ఏదైనా పని చిక్కుతుందేమోననే ఆశతో పొరుగూరికి వచ్చినాడు

అక్కడ ఒక మిల్లు యజమాని దగ్గరకు వెళ్లినాడు తనకేదైనా పని యిప్పించమన్నాడు

ఆ చిక్కిపోయిన యెముకల గూడునూ ఆ గుంటలుపడిన కండ్లనూ చూసేసరికి మిల్లు యజమానికి యేమాత్రమూ జాలికలుగలేదు కాగా "వీడేంపని చేస్తాడు" అనుకున్నాడు

"పోరాపో! యెంత మంది కంట పను లిస్తాం—ఏమీ ఖాళీలు లేవు—వచ్చిన దోవనే పో" అన్నాడు

అన్ని మిల్లులలోనూ యిదే జవాబ్ వచ్చింది ఊళ్ళో ఉండే అన్ని కోఆపరేటివ్ సొసైటీలకూ తాలూకాఫీసుకూ, హోటళ్ళకూ అన్ని చోట్లకీ తిరిగినాడు ఎక్కడా లేదన్నారు తిరిగి తిరిగి నిరాశ చేసికొని రాత్రికి పల్లె చేరుకున్నాడు

అక్కడ ఆకలికి తట్టుకోలేక ఒకమూలన నక్కి పండుకున్న తన భార్యనూ, ఏడుస్తూన్న తన చిన్నపిల్లల్ను చూచినాడు గంగుల కొక ఊహ తట్టింది రెడ్డిగారి యింటికి వచ్చినాడు

"అయ్యా!" అని అరచినాడు

వెంటనే రెడ్డి వాకిలితీసికొని వచ్చినాడు గంగుల్ని చూచి మండిపడినాడు

"ఏమిరా! మాట్లాడేంకి ఒక పొద్దనిలా! ఎప్పుడంటే అప్పుడేనా!"

"మీరిట్ల కోపగించుకుంటే యట్లయ్యా! నేనెట్ల బతికేది"

"బతక్కపోతే చావు - సరే వచ్చిన పనేమో చెప్పు పోదాము"

"అంత అవసరమైతే యెట్లయ్యా!"

"ఇష్టమొచ్చినట్లు మాట్లాడకుండా వచ్చిన పనేదో చెప్పు" అని గర్జించినాడు

"పంటలు పండలేదు బతుక లేకుండా ఉన్నామయ్యా! యీయేడు యేదన్నా అప్పిస్తే మళ్లాసారికి తీర్చేస్తాను"

"అయితే దుడ్డు కోసరమా! నువ్వొచ్చింది"

"అవునయ్యా! యేదో యిన్నాళ్లు మిమ్మల్ను నమ్ముకున్నోళ్ని!- అన్నాడు దీనంగా

"నాదగ్గరేం దుడ్డు లేదిప్పుడు-అంతా సిస్తులైపోయింది"-

"ఉండికూడా లేదంటే యెట్లయ్యా"

"లేదురా అంటే-ఉంటే ఉందని చెప్పేదానికేమి?"

"వాళ్లూ వాళ్లనుండి యింట్లోవాళ్లంతా పస్తేనయ్యా! మీరు దయచూడకపోతే చచ్చిపోతాము"-

ఇంతలోకే ఊళ్ళో మంచి ఆస్తిపరుడనిపించుకుంటూన్న నాగిరెడ్డి వచ్చినాడు

"ఏమన్నా! ఏంపనుంది? యియ్యాల ప్పుడు బయలుదేరినావు"

"అవుసర మొచ్చిందప్పా రేపటిదుడ్డు సరదాలె, నీ సహాయంకోసరం వచ్చినా"

"ఎంత కావాల్సొస్తుంది-" అన్నాడు వెంకటరెడ్డి

"నాలుగువేలు" - గంభీరంగా జవాబు వచ్చింది

"రేపటకి సర్దుతాలేన్నా! నీకేం భయం లేదు"-

ఈల వేసుకుంటూ యింటివైపుకు తిరిగినాడు నాగిరెడ్డి కృతజ్ఞతకూడా తెలుపకుండా

"ఏమయ్యా! ఆయనకు నాలుగేలు అప్పయిస్తాన్నావే - నాకు రెండునూర్లు యియ్యయ్యా-చాలుగూళ్లో దీపంపెట్టి నిన్నుదలుచుకుంటా"-

"ఆయనా - నీవూ ఒకటేనా—?"

"కాకేమయ్యా-ఆయన మనిసీ - నేను మినిసికాదా-?"

"ఇంతవరకూ వచ్చినావూ-తిండికి గతి లేదుగానీ మా యెదురుగ్గ అడ్డమాటలు మాట్లాడుతావా?"



"ఉన్నమాట అన్నానయ్యా!- తప్పా, అనొద్దు అంటే అనను నాకేం తెలుసయ్యా!"

"పరేలే కానీ నా దగ్గర దుడ్డులేదు యింకెవర్నన్నా అడుగు పో" అన్నాడు రెడ్డి

"ఇస్తేనేగాని పోనయ్యా-మీ కాళ్ళకు దండం పెడ్తా" అన్నాడు గంగులు లమూర్గంగా

గంగులు రెడ్డికాళ్లు రెండూ గట్టిగా పట్టుకున్నాడు ఆ స్పర్శ రెడ్డి కోపాన్ని రెట్టింపుచేసింది 'అంటరానివాడు తనను తాకుతాడా! పైగా పొమ్మంటే పట్టు పట్టాడా-" అనుకున్నాడు

"పోరా" అని విదిల్చి కొట్టి తలుపు మూసేసినాడు రెడ్డి

ఆ తాపుతో "అయ్యో" అనుకుంటూ మెట్లమీదినుండి క్రిందికి దొర్లినాడు వెంటనే స్పృహతప్పిపోయింది

త్రోవనపోతూన్న ఒక హరిజనుడు అతన్ని తన యింటికి తీసుకొనిపోయినాడు తెలివి వచ్చిన తరువాత

"ఎందుకురా! అంత దెబ్బతగిలింది?" అన్నాడు

జరిగిన సంగతంతా పూసగ్రుచ్చినట్టు చెప్పినాడుగంగులు

'అయ్యో! పాపం అని ఒక కంచంలో కొంచెం సంకటి పెట్టినాడు గంగులుకు

గంగులు ఆకొద్ది సంకటినికూడా తినలేక తినలేక తిన్నాడు తింటుండగా క్రొత్తహరిజనుడు

"ఈ సావుకార్ల సంగతంతా యింతే నా కష్టం చేపిచ్చుకున్నంత సేపూ చేవ్చుకుంటారు ఆళ్ళ పోతాకి మనల్ని యీడ్చిపారేస్తారు" అన్నాడు

అవునన్నట్టు ఊ కొట్టినాడు గంగులు

"తీసికోరాపాపం, పెండ్లాం బిడ్డలు ఎట్లా చస్తున్నారో"

(46-పేజీ చూడండి)



ఆశ్చర్యంతో పరిశీలించింది మాంట్ క్రిస్టో ఆమె కొడుకుని శ్రద్ధతో పరిశీలిస్తున్నాడు ఎడ్వర్డ్ కి వయస్సుకి తగిన పుష్టి లేదు ముఖం పాలిపోయి ఉంది చూపుల్లో కొంటెతనం, మంకుతనం ఉట్టిపడుతున్నాయి వయస్సుకి మించిన తెలివి కనపడుతుంది తల్లి చేతుల లోనుంచి పెనగులాడి బయటపడి, పెట్టె వద్దకు చేరి ఔషధాల సీసాల మూతలు తీసివెయ్యడం మొదలుపెట్టాడు

"ఆ! ఆ! అవేవీ ముట్టుకోకు" అన్నాడు మాంట్ క్రిస్టో అందులో కొన్ని ద్రావకాలు ప్రమాదమైనవున్నాయి కొన్ని ముట్టుకోనక్కరలేదు వాసన చూస్తేనే ప్రమాదం"

హెలాయ్ విల్ ఫర్ట్ తెల్లబోయింది కొడుకును గభాల్న అందుకుంది అయితే అదిమొదలు ఆమె దృష్టి ఔషధాల పెట్టె పైనే ఉండిపోయింది మాంట్ క్రిస్టో ఇది గమనించాడు తరవాత ఎడ్వర్డ్ తల్లివద్ద చేరి ఆలీని చేతితో చూపుతూ "అమ్మా! అంత అసహ్యంగా ఉన్నాడేమిటి? వాణ్ని పొమ్మను" అన్నాడు

మాంట్ క్రిస్టో లోలోపల తృప్తిచెందాడు తన కార్యాలు నెరవేర్చుకోడానికి మరొక సాధన దొరికిం దనుకున్నాడు

"మీ నివాసం ఇదేనా?" అని అడిగింది హెలాయ్ విల్ ఫర్ట్.

"కాదండి ఈ యింటిని ఈ మధ్యనే కొన్నాను నేను ౦ంప్ ఎలిషీలో 30 వ నెంబరు ఇంటిలో నివసిస్తున్నాను ఇంక మీరు ఇంటికి వెడతారనుకుంటాను మీ బగ్గీ పాడైనట్లుంది నా దగ్గిరున్న ఒక బగ్గీకి మీ గుర్రాల్ని కట్టించి సిద్ధంగా ఉంచాను ఆలీ స్వయంగా బగ్గీ నడుపుతాడు మీ కోచవాన్ ఇక్కడే ఉంటాడు మీ బగ్గిని మరమ్మతు చేయిస్తున్నాను మరమ్మతు కాగానే మా గుర్రాలు రెండింటిని కట్టి మీ బగ్గిని రేపు డాంగ్లర్ ఇంటికి పంపుతాను"

"అమ్మో! మళ్ళీ ఆ గుర్రాలనే కడతారా? వొద్దు"

"ఫరవాలేదండి, ఆలీ చేతుల్లో అవి సాధువులై పోతాయి. మీరే చూస్తారు కదా!"

ఆలీ కొత్తబగ్గికి గుర్రాల్ని కట్టి, గుర్రాల ముఖాలకు, ముక్కులకు మందొకటి పులిమాడు అంతతో గుర్రాలకు పిచ్చికోపం ఇట్టే తగ్గిపోయింది బగ్గీ మెల్లిగా సాగిపోయింది

ఆ రోజునే గుర్రాలను డాంగ్లర్ ఇంటికి తిప్పి పంపుతూ హెలాయ్ విల్ ఫర్ట్ హెర్మినా డాంగ్లర్ కి జరిగిన సమాచారన్ని గురించి పెద్దఉత్తరం వ్రాసింది గుర్రాల్ని వెంటనే మార్చవలసిందనీ, లేకపోతే ప్రాణాలకు ముప్పు కలుగుతుందనీ హెచ్చరిస్తూ, మాంట్ క్రిస్టోతో పరిచయభాగ్యం లభించినందుకు ఆనందం వెలిబుచ్చింది తరవాత డాంగ్లర్ ఇంటిలో తిరిగి మాంట్ క్రిస్టోని తను కలుసుకునే ఏర్పాటు చెయ్యవలసిందని డాంగ్లర్ భార్యని ప్రార్థిస్తు, తాను తన భర్తను మాంట్ క్రిస్టో దర్శనానికి పంపుతున్నట్లు కూడా తెలియపరిచింది

ఆ రోజున ఆట్వీల్ సంఘటనగురించి పారిస్ సమాజంలో విశేషంగా ప్రచారమయింది ఆల్బర్ట్ తన తల్లితో చెప్పాడు డిబ్రె మంత్రులకు నివేదించాడు బోశాంప్ తన పత్రికలో ఈ ఉదంతాన్ని ప్రచురించాడు విల్ ఫర్ట్ మాంట్ క్రిస్టోదర్శనానికి స్వయంగా బయలుదేరాడు ★

నీరుగట్టుపురుగు

(17-వ పేజీ చూడండి)

అని శేరున్నర జొన్నగింజలు కొలిచి ఒక గుడ్డలో కట్టియిచ్చినాడు

"నీ మేలెన్నటికీ మరిచిపోనన్నా" అని మెల్లిగా యింటిత్రోవపట్టినాడు గంగులు

మరుసటిరోజున్నే గంగులు యింట్లో వాళ్లంతా యేడుస్తున్నారు గంగులు చనిపోవడాన్ని గురించి ఆవాడలోని పలువురు పలువిధాలుగా చెప్పుకుంటున్నారు

ఒక వర్తాహరుడు యీ విషయం రెడ్డికి తెలియజేసినాడు

"చచ్చిపోయింది - నీరుగట్టు పురుగు - హు - అని వికటాట్టహాసం చేసినాడు రెడ్డి వార్తాహరుడు కూడా గొప్పనవ్వు నవ్వినాడు

అదే సమయానికే పశువులను తోలుకుంటూ కొందరు పిల్లలు పోతున్నారు వాళ్లుచాలా సంతోషంగా ఉన్నారు వాళ్లకు దోవలో ఒక బురదనీళ్లగుంట కనిపించింది నాగరికత యే కోశానాలేని ఆచిన్న పశువుల వాండ్లు దభీమని ఒక్కసారిగా ఆ గుంటలోనకి దూకి యీతకొట్టుతున్నారు ఇంతలో వాళ్లల్లో ఒకడు

"అమ్మో, పాము?" అని అరచినాడు

"ఏంపాము-" అన్నాడు మరొకడు కుతూహలంగా

"నీరుగట్టుపాము, అదేంచేస్తుంది, గడ్డలేస్తరంరా౦డ్రా!" అన్నాడు యింకొకడు

అందరూ కలిసి ఏకష్టమూ లేకుండానే దాన్నిగడ్డకు వేసినారు

రాళ్లతోనూ, కట్టెలతోనూ దాన్ని హతము చేసినారు

"చచ్చింది- నీరుగట్టుపురుగు-హుహు"- అని వికటాట్టహాసంచేసినాడు వాళ్లలో పెద్దవాడు "హె హె-" అని మిగిలినవాళ్లంతా గట్టిగా నవ్వినారు ★

రచయితలకు మనవి

ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రికలో ప్రచురించే నిమిత్తమై వందలాది రచయితలు ప్రతినెలా వెయ్యికిపైగా వ్యాసాలు పంపుతున్నారు దీనివల్ల ప్రచురించని వ్యాసాలు దాచిఉంచటంలోనూ, ప్రచురణకుగాను స్వీకరించిన వ్యాసాలు వెంటనే ప్రచురించటంలోనూ ఇబ్బంది కలుగుతున్నది అందరి సౌకర్యార్థమూ ఈక్రిందినియమాలను రచయితలు పాటించవలెనని ప్రార్థించుచున్నాము:

(1) తాము పంపే వ్యాసాలు ప్రచురించని పక్షంలో తిప్పి పంపటానికే, ప్రచురించే పక్షంలో తెలియజేయటానికి వీలుగా స్టాంపులు జతచేర్చి పంపేది లేదా రచనల కాపీలు తమవద్ద ఉంచుకొనేది పోస్టుబిళ్లలు జత పరచని రచనలు తిప్పి పంపబడవు

(2) దయచేసి వ్యాసాలు (*Essays*) గాని అనువాదాలుగాని పంపవద్దు

(3) "బొమ్మరిల్లు" శీర్షికకు పంపే రచనలపై "బొమ్మరిల్లు" అని వ్రాసేది

—సంపాదకుడు